

నేడు ఉద్యోగమేళా

ప్రజాశక్తి - రాయచోటి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎపి స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎపిఎస్ఎస్డిసి), సీడాప్, జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో రాయచోటిలో ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి దాసరి నాగార్జున బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల రాయచోటిలో నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఉద్యోగమేళాలో హుండాయి మూబిస్, ఫ్లిప్ కార్ట్, అపోలో ఫార్మసీ కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. జిల్లాలోని ఆసక్తి కల్గిన యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు https://naipunyam.ap.gov.in/user-registrationలో రిజిస్ట్రేషన్ తీసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు రాయచోటి – 9550104260, 9177143181 వెంకటేష్ – ప్లేస్ మెంట్ ఆఫీసర్ – 8897776368లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

సిపిఎం సామూహిక దీక్షలకు విశేష స్పందన

- మద్దతిచ్చిన కాంగ్రెస్, విసికె, ప్రజా సంఘాలు
- నెల రోజుల్లో సమస్య పరిష్కారం కాకపోతే ప్రజా ఉద్యమం తప్పదు : సిపిఎం
- ప్రభుత్వాసుపత్రి ప్రయివేట్ పరం కానివ్వం : ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



ప్రభుత్వ ఆస్పత్రిని ప్రయివేట్ పరం కానివ్వమని హామీ ఇస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

ప్రజాశక్తి-మదనపల్లి అర్బన్

ప్రభుత్వ ఆస్పత్రి ప్రయివేటీకరణ కాకుండా కాపాడుకుందాం అని సిపిఎం చేపట్టిన సామూహిక దీక్షలకు విశేష స్పందన లభించింది. రెండో రోజు బుధవారం కొనసాగిన దీక్షలకు వైసిపి, కాంగ్రెస్, విసికె పార్టీలు, ఐటియుసి, ఉపాధ్యాయ సంఘం, అంగన్వాడీ యూనియన్, దళిత సంఘర్షణ సమితి, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా), వాల్మీకి సంఘం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఆటో యూనియన్ సంఘాలు మద్దతు ఇస్తూ దీక్షలలో పాల్గొన్నారు. దీక్ష శిబిరాన్ని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా సందర్శించి సిపిఎం నాయకులకు పూలమాల వేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లి చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు విశిష్టమైన సేవలు అందించిన ప్రభుత్వ ఆసుపత్రిని ప్రయివేట్ పరం కానివ్వమని అన్నారు. తిరుపతి లోని స్విమ్ ఆస్పత్రి కంటే ఎక్కువగా మదనపల్లి ఆస్పత్రిలోనే అవుట్ పేషంట్లు వస్తున్నారని అన్నారు. ప్రతి రోజూ 20 నుంచి 30 శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయని అభివర్ణించారు. ఘన చరిత్ర కలిగిన మదనపల్లి ఆస్పత్రి కోల్పోతే చరిత్ర క్షమించదని, కాపాడుకోవడంలో ముందు బాగాన ఉంటానని, నెల రోజుల్లో ఆసుపత్రిలో ఖాళీ పోస్టులను భర్తీ చేపించే భాద్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ మదనపల్లి ప్రజల ఆకాంక్ష మేరకు మదనపల్లికి జిల్లా ఆసుపత్రిని తెచ్చిన ఘనత వైసిపిదేనన్నారు. జిల్లా ఆస్పత్రి, మెడికల్ కళాశాలను ప్రవేట్ పరం చెయ్యడం దుర్మార్గమన్నారు. మెడికల్ కళాశాల, ఆసుపత్రిని రాజకీయాలకు అతీతంగా కాపాడు కోవాలని పిలుపునిచ్చారు. ఆసుపత్రి కాపాడుకోవడానికి సిపిఎం చేపట్టాడాన్ని అభినం దించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలు కార్పొరేట్ సంస్థలకు దారదత్తం చేసే బిజెపితో దోస్తీ చేస్తున్న టిడిపి అదే దారిలో ఉండటం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ ఆస్పత్రి ప్రజల హక్కు అన్నారు.అనంతరం సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రి రక్షణ కోసం కలిసి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా హామీ మేరకు నెల రోజుల్లో ఆస్పత్రిలో ఖాళీగా సిబ్బంది పోస్టులు భర్తీ చెయ్యాలని, నర్సింగ్ సిబ్బంది కౌన్సిలింగ్ రద్దు చెయ్యాలని కోరారు. అప్పటి వరకు సామూహిక దీక్షలను విరమిస్తున్నామని, ఉద్యమానికి తాత్కాలిక విరామం ప్రకటించారు. నెల రోజుల్లో సమస్య పరిష్కారం కాకపోతే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు హరిశర్మ, నాగరాజు, ప్రభాకర్ రెడ్డి, కృష్ణమూర్తి, నరసింహులు, ఉత్తన్న, ఆంజప్ప వివిధ పార్టీల, ప్రజా సంఘాలు నాయకులు, పాల్గొన్నారు.

డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

- కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి : లే అవుట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీధర్ చామకూరి

ప్రజాశక్తి-రామాపురం

కంప్యూటర్ ల్యాబ్‌ను ఉపయోగించుకొని డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి విద్యార్థులకు సూచించారు. మండలంలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం ఐసిఐసిఐ బ్యాంకు వారు కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా అందించిన నిధులతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను, ఆస్ట్రానమీ ల్యాబ్‌ను కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం మనం కృత్రిమ మేధతో పోటీపడే ప్రపంచంలో ఉన్నామని, అందువల్ల డిజిటల్ నైపుణ్యాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఐసిఐసిఐ బ్యాంకు వారు తమ నిధులతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను, ఆస్ట్రానమీ ల్యాబ్‌ను విద్యార్థులు అందరూ ఉపయోగించుకుని వృద్ధిలోకి రావాలన్నారు. ఐసిఐసిఐ బ్యాంకు వారు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఎపి మోడల్ పాఠశాలకు ల్యాబ్‌లను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. తాను చదువుకునేటప్పుడు ఇలాంటి అవకాశాలు లేవని ఇప్పటి విద్యార్థులకు అవకాశాలు మెండుగా ఉన్నాయని, వాటిని సరిగ్గా ఉపయోగించుకుంటే గొప్ప స్థాయికి వెళ్ళవచ్చని విద్యార్థులకు సూచించారు. కంప్యూటర్‌ను, మొబైల్ ఫోన్లను మంచి విషయాలకు, నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఉపయోగించుకోవాలని చెప్పారు. సోషల్ మీడియాను ఉపయోగించవద్దని సూచించారు. అనంతరం పాఠశాలలో అన్ని వసతులు బాగున్నాయా లేవా అని విద్యార్థులను అడిగారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ డిఇఓ శివ ప్రకాష్‌రెడ్డి, ఎంఇఒ రామకృష్ణుడు, పాఠశాల ప్రిన్సిపల్ శ్యామలాదేవి , ఐసిఐసిఐ బ్యాంకు రాయచోటి శాఖ మేనేజర్ ఏసుదాసు పాల్గొన్నారు.

వేగవంతంగా గృహ నిర్మాణ పనులు

రాయచోటి : మండలంలోని దిగువ అబ్బవరం గృహ నిర్మాణ లే అవుట్లలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. లే అవుట్‌లలో జరుగుతున్న పనులను బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సదరు లే అవుట్, ఎపి మోడల్ స్కూల్ ఎదురుగా ఉన్న లే అవుట్లలో సిసి రోడ్ల నిర్మాణ ప్రగతి, విద్యుత్ పోల్స్, లైన్ల ఏర్పాటు, నీటి వసతి, ఇతర మౌలిక వసతుల కల్పన, ఆర్చి నిర్మాణం తదితరాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు జారీ చేశారు. చేపట్టిన పనులను ఈనెలఖరులోగా నాణ్యతగా పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పనుల పూర్తిలో భాగంగా రోజువారి ప్రగతిని తనకు తెలియజేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అనంతరం వివిధ అంశాలలో చర్చించి తగు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో రాయచోటి ఆర్‌డిఒ శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఎస్‌ఇ దయాకర్ రెడ్డి, హౌసింగ్, డ్వామా పీడీలు శివయ్య, వెంకటరత్నం, ఆర్డబ్ల్యుఎస్ ఎస్‌ఇ ప్రసన్నకుమార్, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, ఆర్అండ్‌బి ఎస్‌ఇ సహదేవరెడ్డి విద్యుత్తు, హౌసింగ్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

బాలికపై లైంగిక దాడి తీవ్రమైన చర్య : 'ఐద్వా'



నిందితుడిని కఠినంగా శిక్షించాలంటున్న ఐద్వా సభ్యులు

ప్రజాశక్తి - మదనపల్లె అర్బన్

జిల్లా కేంద్రం రాయచోటిలో పదవ తరగతి విద్యార్థిని పై లైంగిక దాడి తీవ్రమైన చర్య అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఐద్వా కన్వీనర్ భాగ్యమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్ఐవి మందుల నివారణ కోసం వెళ్లిన బాలికపై అఘాయిత్యం చేసిన ల్యాబ్ టెక్నీషియన్ విజయ్‌కుమార్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సభ్య సమాజం తలదించుకునేలా అనారోగ్యంతో ఉన్నా కూడా వదలని నిందితుడికి జీవిత ఖైదు విధించాలన్నారు. ఇలాంటి పనులు చేసేటప్పుడు తమ తోబుట్టువులు గుర్తుకు రారా అని ప్రశ్నించారు. ఇతనిపై ఫోక్సో కేసు నమోదు చేయడంతో పాటు కఠినంగా శిక్షించాలని ఐద్వా సభ్యులు ఎస్ షాహినా, ఉషారాణి, రెడ్డి ప్రసన్న, అంజలి కోరారు.

వైసిపి ప్రభుత్వంలోనే అఘాయిత్యాలు కోకొల్లలు

- మండిపల్లి లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి



మాట్లాడుతున్న లక్ష్మీప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి -రాయచోటి

అఘాయిత్యాలు, దౌర్జన్యాలు వైసిపి ప్రభుత్వంలో కోకొల్లలు జరిగాయని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మధ్యకాలంలో రాయచోటిలో బాలికపై అఘాయిత్యం ఘటనపై మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్పందించి ఎన్‌డిఎ నాయకులుపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వ పాలనలో చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ లో పాలన సజావుగా, రాజ్యాంగబద్ధంగా నడుస్తుందన్నారు. ఒక సంఘటనను భూతద్దంలో చూపించి రాష్ట్రంలో ఏదో జరిగిపోతుందని విమర్శించడం తగదు అన్నారు. ఇలాంటి దురుద్దేశపురిత విమర్శలు చేయడం బాధాకరమన్నారు. బాలికపై లైంగిక దాడి చేసిన వారిపై చట్టపరంగా కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఇలాంటి సంఘటనలు మరోసారి జరగకుండా చూస్తామన్నారు. వైసిపి ప్రభుత్వంలో ప్రతి చోట దౌర్జన్యాలు ,అఘాత్యాలు అనేకం జరిగాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఎటువంటి అలజడి లేకుండా రాష్ట్ర ప్రజల ందరికీ పెద్దన్నలాగా సంరక్షిస్తున్నారన్నారు. అలాంటి ప్రభుత్వంపై జగన్ మోహన్ రెడ్డి విమర్శలు చేయడం తగదు అన్నారు. రాజకీయ విమర్శలు చేయడం బాధాకరమన్నారు.



ఆస్పత్రిలో రోగులను విచారిస్తున్న ఎమ్మెల్యే

ప్రభుత్వాస్పత్రిలో రోగులకు
మెరుగైన వైద్య సేవలు అందించాలి

- వైద్యులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశం

ప్రజాశక్తి- మదనపల్లె అర్బన్

ప్రభుత్వాస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పేర్కొన్నారు. బుధవారం ఆయన మదనపల్లె ప్రభుత్వాస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులకు ఆదేశాలిచ్చారు. ఇందులో భాగంగా ఆయన ఆసుపత్రిలో రోగులతో మాట్లాడి, డాక్టర్లు వారి పనితీరు, వైద్యం ఎలా అందిస్తున్నారో పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది కొరతపై చర్చించారు. ఈ సమస్యలు త్వరగా పరిష్కరించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్యశాఖ మంత్రి సత్య కుమార్‌తో మాట్లాడి, డాక్టర్ల నియామకాలు త్వరగా పూర్తి చేస్తామని చెప్పారు. మందుల కొరత విషయంపై కూడా ఆయన చర్చించారు. ప్రస్తుతం, ఆసుపత్రిలో మందులు తక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడిసిన్ అధికారితో మాట్లాడి, మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతి నెలా రూ.30 లక్షలు విలువ చేసే మందులను పంపించాలని నిర్ణయించారు. ఈ అభ్యర్థనను అంగీకరించి మందులు, మాత్రల కొరతను తొలగిస్తామన్నారు. ఆసుపత్రికి కావలసిన సాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ఆసుపత్రిలో డాక్టర్లు, నర్సులు, మందులు అన్ని సరిగ్గా నిర్వహిస్తారని, పేషంట్లకు అన్ని విధాలుగా మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తారని తెలిపారు. రోజూ 1500 మంది దాకా రోగులు ఆసుపత్రికి వచ్చి వివిధ రకాల వైద్య సేవలు పొందుతున్నారని, వారికి ప్రభుత్వ వైద్యంపై నమ్మకాన్ని కలిగిస్తున్నామని చెప్పారు.

విద్యార్థులు ప్రజా కవులు కావాలి

ప్రజాశక్తి- కడప అర్బన్ : వైవీయూ విద్యార్థులు యోగిలా సమాజంలోకి వెళ్లకుండా ప్రజాకవులుగా వెళ్లాలని తిరుపతి ఎస్‌వియు తెలుగు శాఖ రిటైర్డ్ ఆచార్యులు మేడిపల్లి రవికుమార్ అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయంలో వేమన జయంతి మహోత్సవం బుధవారం నిర్వహించారు. 'వేమన తాత్విక చైతన్య యాత్ర' అధికారులు, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందితో పరిపాలన భవనం నుంచి మొదలై సైన్సు బ్లాక్ మీదుగా పులివెందుల కడప రహదారిపై నుంచి ప్రధాన ద్వారా నూతన పరిపాలన భవనం వరకు చేరుకుంది. విశ్వవిద్యాలయ ప్రధాన ద్వారం వద్ద వేమన విగ్రహానికి బాధ్య విసి ఆచార్య కె.కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ ఎస్. రఘునాథ రెడ్డి, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య పుత్తా పద్మా పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం అన్నమయ్య సెనెట్ హాల్లో నిర్వహించిన ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని అతిథుల జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మేడిపల్లి రవికుమార్ మాట్లాడుతూ వేమన ప్రపంచం విస్తృతం, యోగిగా మార్చి ఒక చట్రంలోకి తీసుకువెళ్లడాన్ని, ఒక వర్గ తన వాడుగా చెప్పుకునే ప్రయత్నంపై పెదవివిరిచారు. వేమనను అధ్యయనం చేయడం అంటే జీవితాన్ని అనుసరించడమన్నారు. తొలిసారిగా ఇతిహాసాలు, పురాణాలతో సంబంధం లేకుండా జీవితంలోని అంశాలను వేమన చెప్పాంని పేర్కొన్నారు. వేమన నాలుగు వందల ఏళ్ల కింద ఏ సామాజిక భావజాలాన్ని అయితే కోరుకున్నారో అది నేటికి నెరవేరలేదన్నారు.

ఎల్ఐసిలో నూతన నియామకాలు చేపట్టాలి




నిరసన తెలుపుతున్న ఎల్ఐసి ఉద్యోగులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఎల్ఐసి యాజమాన్యం ప్రకటించిన మేరకు ఖాళీగా ఉన్న 2700 అసిస్టెంట్ పోస్టులు క్లాస్ 4 నూతన నియామకాలు చాలా కాలంగా జరగడంలేదని, తక్షణం ఈ కేడర్లలో నియామకాలు చేపట్టాలని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం రాజంపేట బ్రాంచి కార్యదర్శి జి.రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బ్రాంచి అధ్యక్షులు పి.సుభాష్ చంద్ర ఆధ్వర్యంలో దేశవ్యాప్త పిలుపుమేరకు బుధవారం ఎల్ఐసి కార్యాలయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో జి.రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాల్లోనే, 5,400 మంది సిబ్బంది సంఖ్య తగ్గిందని, రాబోయే రెండు మూడు సంవత్సరాల్లో పెద్ద సంఖ్యలో సిబ్బంది ఉద్యోగ విరమణ పొందుతారని అన్నారు. ఈ నేపథ్యంలో క్లాస్ 3,4 కేడర్లలో తక్షణమే నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసిలో 86 శాతం మంది సిబ్బందికి ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐఐఇఎ) ప్రాతినిధ్యం వహిస్తోందని, అంతర్జాతీయ కార్మిక సంఘం నిబంధనల మేరకు తమ సంఘానికి గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, రాబోయే కాలంలో నూతన నియామకాల కోసం, తమ సంఘానికి గుర్తింపు కోసం సమ్మెకైనా సిద్ధమని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బి.గంగాధర్, ఐ.లలితమ్మ, వి.రాఘవేంద్ర, ఒ.రాం ప్రసాద్, యస్.యమ్. బాషా పాల్గొన్నారు.

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

- ◆ పరిమితికి మించి తరలింపు
- ◆ ప్రభుత్వ ఆదాయానికి గండి
- ◆ పట్టని యంత్రాంగం



పగలుపూట తరలిపోతున్న ఇసుక

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలో ఇసుక తరలింపునకు లెక్క లేకుండా పోతోంది. యథేచ్ఛగా ఇసుక రవాణాను కొనసాగిస్తూనే ఉన్నారు. పర్యవేక్షించాల్సిన యంత్రాంగం పట్టించుకోక మాఫియా ఇష్టానుసారంగా అక్రమ మార్గాన తరలించేస్తోంది. మాండవ్యనదిలో ఎక్కడ చూసిన ట్రాక్టర్లు, టిప్పర్లు కనిపిస్తున్నాయి. బిల్లులతో సంబంధం లేకుండా పరిమితికి మించి వాహ నాల్లో ఇసుక కుక్కేస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. మరోవైపు భారీ లోడుతో టిప్పర్లు పరుగులు పెడుతుండడంతో రహదారులు దుమ్ముతో కప్పబడి పోతున్నాయి. వీరబల్లి ప్రజలు దుమ్ముతో ఇబ్బంది పడుతున్నారు. ఇంటిలోకి దుమ్ము దూసుకెళ్తుందని, రాత్రింబవళ్లు నిద్ర లేకుండా పోతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలుపుతున్నారు. ఇసుకతో తరలిపోతే మండలానికి తాగునీరు లేకుండా పోతోందని చెబుతున్నారు. కేవలం ప్రభుత్వ పనులు ఇతర ప్రాజెక్టులకు సంబంధించి ఇసుక తరలించేందుకు మాత్రమే టిప్పర్లుకు అనుమతి, సాధారణంగా ఇంటి అవసరాలకు మూడు యూనిట్లు ఇసుకను వినియోగిస్తారు. అలాంటి మాండవ్య నదిలో ఎక్కడ చూసినా టాక్టర్లు టిప్పర్లే కనపడుతున్నాయని తెలిపారు. ఇసుకను మాఫియా ఇసుకను పక్క గ్రామాల్లో పొలాల్లో దాన్ని డంప్ చేస్తున్నారని, అక్కడి నుంచి చిన్న లారీల్లో తరలించి నచ్చిన ధరకు విక్రయి స్తున్నారని చెబుతున్నారు. మండల పరిధిలోని వీరబల్లి, రాగిమోను దిన్నెపల్లి, ఎలక చెట్ల పల్లి, మట్లి, రేవుల్లో ఇదే పరిస్థితి కనిపిస్తోందన్నారు. ట్రాక్టర్లు టిప్పర్లు రోడ్డు ఎక్కిన తర్వాత రెవెన్యూ సిబ్బంది తనిఖీ చేయాలని, . అది పూర్తి స్థాయిలో జరగడం లేదని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుని క్వారీ వద్ద ప్రభుత్వ అధికారులను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.



రాత్రిపూట ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ యజమానులు



అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన ప్రాజెక్టు డైరెక్టర్

పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలి

- ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రమాదేవి

ప్రజాశక్తి-పీలేరు

ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నమయ్య జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. రమాదేవి తెలిపారు. బుధవారం ఆమె పీలేరు పట్టణంలోని యల్లమంద క్రాస్, ఆర్‌టిసి నల్లగుట్ట, కావలిపల్లె అంగన్వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పీడీ విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 2,275 అంగన్వాడీ కేంద్రాలున్నాయని, వాటిలో 03–06 మధ్య వయసు చిన్నారులు 1.05 లక్షల మంది ఉన్నారని అన్నారు. వీరి కోసం 1,030 పక్కా అంగన్వాడి కేంద్రాల భవనాలు ఉన్నాయని చెప్పారు. మరో 775 కేంద్రాలను అద్దె భవనాల్లో నడుపుతున్నట్లు తెలియజేశారు. గత ప్రభుత్వంలో మంజూరైన నాడు – నేడు పథకం నిధుల ద్వారా 141 అంగన్వాడీ కేంద్రాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న 143 పోస్టుల్లో 116 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసినట్లు చెప్పారు. మిగిలినవి కోర్టు కేసులతో పెండింగ్లో ఉన్నాయని వివరించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లోనూ పిల్లలకు, గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా అందజేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పీలేరు ప్రాజెక్ట్ సీడీపీఓ రాజమ్మ, సూపర్వైజర్ అక్కయమ్మ, అంగన్వాడీ కార్యకర్త ఇందిర, సహాయకురాలు పాల్గొన్నారు.

సహకార గృహ నిర్మాణ సంఘం అధ్యక్షులుగా రాహుల్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి



పట్టణంలోని ఎస్ఎన్.కాలనీ సహకార గృహ నిర్మాణ సంఘం అధ్యక్షులుగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు రాహుల్ కుమార్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పోటీదారులు ఎవరు లేకపోవడంతో ఏడుగురు మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నికల అధికారి ఎన్నుకున్నారు. ఆరుగురు బలపరచడంతో రాహుల్‌రెడ్డి ఏకగ్రీవం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎన్ కాలనీలోని అందరకి అందు బాటులో ఉండి సహకార గృహ నిర్మాణం అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.

పారిశుధ్య కార్మికులకు నగదు బహుమతి

ప్రజాశక్తి - కడప : పారిశుద్య కార్మికుల కృషిని గౌరవిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ముగ్గురు పారిశుధ్య కార్మికులకు నగదు బహుమతిని బుధవారం తన ఛాంబర్‌లో కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ మైదుకూరు మున్సిపాలిటీకి చెందిన పారిశుధ్య కార్మికులు పి.అమ్ములమ్మ, జి. చెన్నమ్మ, యం.గంగాధం విలువలు పాటిస్తూ విధులపట్ల అంకిత భావంతో సమాజ శ్రేయస్సుకు ఎంతో విలువైన సేవలందిస్తున్నారన్నారు. రోజూ ఉదయం 5.30 గంటలకే విధులకు హాజరై మైదుకూరు రోడ్లు, టౌన్, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుతున్నారని చెప్పారు. వీరి కృషి, పట్టుదలను గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 18న మైదుకూరు సభలో ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ముగ్గురు పారిశుధ్య కార్మికులకు మూడు లక్షల నగదు బహుమతిని ప్రకటించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఈ హామీని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆ ముగ్గురు పారిశుధ్య కార్మికులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున మూడు లక్షల నగదు (చెక్కు రూపంలో) బహుమతిని అందించారు.



పశువులకు నట్టల నివారణ మందులు తాపిస్తున్న ఎడి సుమిత్ర

పశువులకు టీకాలు తప్పనిసరి

ప్రజాశక్తి-గాలివీడు

మండలంలోని గోరాన్ చెరువు పంచాయితీ వడిసలవంక, నూలివీడు, చీమలచేరువుపల్లిలో పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు పశు వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. గొర్రెలు, మేకలు, దూడలకు నట్టల నివారణ మందులు తాపించినట్లు చెప్పారు. ఆవులకు చూడి సూదులు, సూడి పరీక్షలు, గర్భకోశవ్యాధులకు చికిత్సలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నూలివీడు పశు వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్, వైద్య సిబ్బంది, రైతులు, గొర్రెల కాపరులు పాల్గొన్నారు. **తంబళ్లపల్లి:** పశువులను పోషించే రైతులు వాటికి వచ్చే వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ ఎడి సుమిత్ర తెలిపారు. మండలంలో గంగిరెడ్డిపల్లి, గుండ్లపల్లి గ్రామాల్లో పశువైద్య శాఖ సుమిత్ర ఆధ్వర్యంలో భాగంగా 147 పశువులకు, దూడలకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. 13 పశువులకు గర్భకోశ పరీక్షలు చేశారు. 1110 గొర్రెలకు డివార్మింగ్ మందులు ఇచ్చారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోండి

-కెవికె కో-ఆర్డినేటర్ డాక్టర్ మంజుల

ప్రజాశక్తి -కలికిరి

ఫ్రెండ్స్ ఆఫ్ కోకోనట్ ట్రీస్ శిక్షణ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కెవికె కో-ఆర్డినేటర్ డాక్టర్ మంజుల తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం కలికిరి నందు కోకోనట్ డెవలప్మెంట్ బోర్డ్ (జాతీయ కొబ్బరి పరిశోధన సంస్థ) సహకారంతో ఫ్రెండ్స్ ఆఫ్ కోకోనట్ ట్రీస్ అనే అంశంపై ఏడు రోజుల నైపుణ్య శిక్షణ కార్యక్రమం ఈనెల28 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరుగుతుందని, ఆసక్తిగల కొబ్బరి రైతులు ముందుగా పేరు నమోదు చేసుకో వలసి నదిగా ఆమె తెలిపారు. ముందుగా నమోదు చేసుకున్న 20 మంది రైతులకు మాత్రమే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రైతులు 8008500320 నంబర్ను సంప్రదించాలని కోరారు.

ఆవును కాపాడిన మున్సిపల్ అధికారులు

ప్రజాశక్తి-రాయచోటి



బండ సందులో ఇరుక్కుపోయిన ఆవు

పట్టణంలోని కలెక్టరేట్ కు సమీపంలో పెద్ద బండరాళ్ల మధ్యలో ప్రమాదవశాత్తు ఆవు గుంటలో పడి ఇరుక్కుపోయింది. మున్సిపల్ అధికారి మల్లికార్జునకు స్థానికులు వెంకట ప్రసాద్, సద్దాం సమాచారం అందించారు. అక్కడికి చేరుకొని పరిశీలించగా పొట్ట భాగం బండరాళ్ళ మధ్య ఇరుక్కుపోయి బయటకు వచ్చేందుకు వీలు లేకుండా ప్రాణాపాయస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. మున్సిపల్ కమిషనర్ వాసుబాబు సహాయంతో మున్సిపల్ జెసిబి, మరో ప్రయివేటు జెసిబి రెండు యంత్రాల సహాయంతో దాదాపు మూడు గంటల పాటు శ్రమించి సురక్షితంగా ప్రాణాలతో బయటకు తీశారు. మున్సిపల్ అధికారి మల్లికార్జున, బేల్దారి మేస్త్రి ప్రసాద్, గోపాల మిత్ర బాబాయ్య, ఆక్సిజన్ సిలిండర్ డెలివరీ సద్దాం ఆవును బయటకు తీయడంలో శ్రమించారు.

బి.కొత్తకోట తహశీల్దార్గా మహమ్మద్ అజారుద్దీన్

ప్రజాశక్తి-బి.కొత్తకోట



బి.కొత్తకోట మండల తహశీల్దార్గా మహమ్మద్ అజారుద్దీన్ గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. గతంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిటిగా పనిచేస్తూ తహశీల్దార్గా ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మహమ్మద్ అజారుద్దీన్ మాట్లాడుతూ సాధారణ బదిలీలలో భాగంగా ఎపిపిఎస్ తహసీల్దార్గా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. మండలంలోని రైతులు, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి శ్రేయస్సు కోసం పని చేస్తానని పేర్కొన్నారు.

ట్రిపుల్ఐటిలో క్యాంటీన్లు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - వేంపల్లె : ఆర్జీయూకేటీ యూనివర్సిటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ, ఒంగోలు ట్రిపుల్ఐటి క్యాంపస్లో విద్యార్థుల కోసం క్యాంటీన్లు, సూపర్ మార్కెట్లను ఏర్పాటు చేయాలని ఆమ్ఆద్మీ పార్టీ జిల్లా కో-ఆర్డినేటర్ రహంతుల్లా, జిల్లా ఉపాధ్యక్షుడు దాదాపీర్ కోరారు. బుధవారం వేంపల్లెలో వారు విలేకరులతో మాట్లాడుతూ గతంలో ట్రిపుల్ఐటిలో ఉన్న క్యాంటీన్లు, సూపర్ మార్కెట్లను మూసి వేయడంతో విద్యార్థులు ఆహారానికి, నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసేందుకు ఇబ్బందిగా మారినట్లు చెప్పారు. క్యాంటీన్లు, సూపర్ మార్కెట్ లేకపోవడంతో అధ్యాపకులకు, విద్యార్థులకు కష్టాలు వచ్చినట్లు చెప్పారు. క్యాంటీన్లపై రాజకీయ ప్రభావం ఉండడంతో వాటిని మూసేశారని ఆరోపించారు. రాజకీయ జోక్యం లేకుండా చూడాలన్నారు. దాదాపు 8 నెలల నుండి క్యాంటీన్లు, సూపర్ మార్కెట్ మూసి వేయడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి అధికారులు క్యాంటీన్లు, సూపర్ మార్కెట్లను వెంటనే తెరపించాలని కోరారు.

అభివృద్ధికి నోచని చెంచువారిపల్లి

ప్రజాశక్తి-పుల్లంపేట

ఓబులవారిపల్లి మండల పరిధిలోని గాదెల వెంకటాపురం పంచాయతీ చెంచువారిపల్లి బిసి కాలనీలో వీధుల్లో మురుగునీరు, ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు నిల్వ ఉండటం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. చలికాలం కావడంతో మలేరియా, డెంగీ, టైపాయిడ్ వంటి విష జ్వరాల బారిన పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా కూడా పట్టించుకునే అధికారిగానీ, నాయకుడు గానీ లేరని గ్రామ ప్రజలు వాపోతున్నారు. గ్రామపంచాయతీ లోని ఇంటి పన్నులను చెల్లించుకోవడానికి అయితే అధికారులు వచ్చి పన్నులు చెల్లించుకొని వెళుతున్నారే తప్ప తమ గ్రామ సమస్యలను, అభివృద్ధిని పట్టించుకునే వారేలేరని తమ బాధను వెళ్ళబోసుకుంటున్నారు. ఓట్ల కోసం వచ్చి ఓట్లు వేయించుకొని వెళ్లిన తర్వాత తమ గ్రామంపై కన్నెత్తి కూడా చూడటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు , ప్రజా ప్రతినిధులు స్పందించి గ్రామంలో పారిశుధ్య చర్యలు చేపట్టి మురుగు నీటిని, వ్యర్థాలను తొలగించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.



గ్రామంలో రోడ్లపై ఉన్న మురుగునీరు

ఇ-పంట నమోదు చేసుకోవాలి : ఎడిఎ



ఘన ద్రవజీవామృతం తయారీపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని కేతరాజుపల్లి గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ కవిత మాట్లాడుతూ ప్రతి రైతు కూడా ఇ-పంట నమోదు చేయించుకోవాలని, ఇ-పంట నమోదు వల్ల కలిగే ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు. పంటలలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. అనంతరం ఎఒ శ్రీకర్ మాట్లాడుతూ రబీ సీజన్లో పంటలు పెట్టుకోవడం, ఇ-పంట నమోదు, రైతు సేవ కేంద్ర సిబ్బంది ద్వారా చేయించుకోవాలని రైతులకు వివరించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ ఇన్ఛార్జి మస్తాన్ మాట్లాడుతూ ప్రతి రైతు కూడా పలు పంటల విధానంలో పంటలు పెట్టుకోవడం వలన అధిక ఆదాయం పొందవచ్చని, భూమి సారవంతం అవుతుందని తెలిపారు. ప్రతి రైతు ఘన జీవామృతం, ద్రవ జీవామృతం పొలాల్లో వాడడం వలన అధిక దిగుబడి రావడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది రెడ్డి ప్రియ, దిలీప్ కుమార్, రెడ్డి ప్రవీణ్ మాట్లాడుతూ మామిడి పొలాలు ఉన్న రైతులకు పూత, కింద బాగా రావడానికి కావాల్సిన పద్ధతులను రైతులకు వివరించి చెప్పారు. ద్రవ జీవామృతం ఎలా తయారు చేయాలో డెమో చేసి రైతులకు అవగాహన కల్పించారు.

ఎంపిడిఒ కార్యాలయంలో సిఇఒ తనిఖీ

ప్రజాశక్తి- కలకడ

మండల కేంద్రమైన ఎంపిడిఒ కార్యాలయంలో చిత్తూరు సిఇఒ రవికుమార్ నాయుడు రికార్డులను పరిశీలించినట్లు ఎంపిడిఒ అబ్దుల్రహీం పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయాన్ని సిఇఒ సందర్శించి తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. అధికారులు సమయపాలన పాటించి విధులకు హాజరుకావాలని సూచించారని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ విధి నిర్వహణలో బాధ్యత విధంగా పనులు నిర్వహించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ విధి విధానాలను దృష్టిలో ఉంచుకొని బాధ్యతాయంగా వ్యవహరించాలని తెలిపామన్నారు. అనంతరం కార్యాలయంలో రికార్డులను పరిశీలించి సిబ్బంది తీరును హాజరును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా జిఎస్డిఒ లక్ష్మీపతి, ఎపిఒ చెన్నకేశవులు, హౌసింగ్ ఎఇ నాగమణి నాయక్, సీనియర్ అసిస్టెంట్ ప్రతాపరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మహబూబ్ బాషా, టైపిస్టు సాయి, కంప్యూటర్ ఆపరేటర్లు వెంకటేశ్వర, రమణమ్మ, ఎంపిడిఒ కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న సిఇఒ రవికుమార్నాయుడు

'సీమ'లోనే యాజమాన్య బోర్డును ఏర్పాటు చేయాలి

- పిసిసి అధికార ప్రతినిధి ఎన్.తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని రాయలసీమలోనే ఏర్పాటు చేయాలని పిసిసి అధికార ప్రతినిధి ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టంలో సెక్షన్ 85, సబ్సెక్షన్ (1), (2) ప్రకారం రాష్ట్ర విభజన జరిగిన 60 రోజులోపు కేంద్ర ప్రభుత్వం గోదావరి నది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని తెలంగాణాలో, కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. దురదృష్టవశాత్తు 10 సంవత్సరాల 7 నెలలు అయినప్పటికీ కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం హైదరాబాద్లోనే ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వ నిర్లక్ష్యం, ప్రాంతీయ పార్టీలైనా టిడిపి, వైసిపి చేతగానితనం ఇందుకు కారణమన్నారు. ఈ బోర్డుకు విస్తృత అధికా రాలు ఉంటాయన్నారు. కృష్ణానది మీద తెలంగాణాలో, ఆంధ్రప్రదేశ్లో నిర్మిం చిన, నిర్మాణంలో ఉన్న, నిర్మించబోయే సాగునీటి ప్రాజెక్టులు, జలవిద్యుత్ కేంద్రాల అడ్మినిస్ట్రేషన్, నిర్వహణ, ఆపరేషన్ ఇవన్నీ కూడా బోర్డు పరిధిలోకి వస్తాయన్నారు. కృష్ణానది మీద ఉన్న ప్రధాన ప్రాజెక్టులలో ఎక్కువ భాగం రాయలసీమలోని శ్రీశైలం జలాశయం ఆధారంగా ఉందన్నారు. తెలుగు గంగ, గాలేరు-నగరి, హంద్రీ-నీవా, వెలుగొండ, కల్వకుర్తి, ఎస్ఆర్బిసి, శ్రీశైలం కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలు శ్రీశైలం జలాశయం ఆధారంగా ఉన్నాయని ఆయన వివరించారు. హైదరాబాద్లో జరిగిన బోర్డు సమావేశంలో బోర్డు కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్లోని విజయవాడకు తర లించాలని నిర్ణయించడం హర్షణీయమన్నారు. అయితే కర్నూలుకు తరలించకుండా విజయవాడకు తరలించాలని నిర్ణయించడం బాధాకరయన్నారు.

నీటి పంపిణీలో కృష్ణా బోర్డు నిర్ణయంపై హర్షం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఉభయ తెలుగు రాష్ట్రాలకు నీటి పంపిణీలో కృష్ణానది యాజమాన్య బోర్డ్ తీసు కున్న నిర్ణయం హర్షణీ యమని పులివెందుల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి తిరుపాల్రెడ్డి, శివ పేర్కొన్నారు. స్థానికంగా వారు మాట్లాడుతూ కృష్ణా జలాల నీటి వాటాలో తమ రాష్ట్రానికి కూడా సగం వాటా అంటే 50 శాతం నీళ్లు కావాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృష్ణాబోర్డు దృష్టికి తీసుకెళ్లిందన్నారు. ఈ విషయమై హైదరాబాద్ జలసౌధలో మంగళవారం ఇరు రాష్ట్రాల ముఖ్య అధికారులతో చైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసిందన్నారు. సమా వేశంలో పాతపద్ధతిపైనే ఆంధ్రప్రదేశ్కు 66 శాతం (512టిఎంసిలు) అలాగే తెలంగాణకు 34 శాతం (299 టిఎంసిలు) జలాలను కేటాయిస్తామని బోర్డు వెల్లడించడం సంతోషకరమన్నారు. గతంలో కూడా ఇదే విషయాన్ని బచావత్ ట్రిబ్యునల్ స్పష్టం చేసిన విషయాన్ని వారు గుర్తు చేశారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు వచ్చేవరకు పాత పద్ధతిని నీటి కేటాయింపులు చేస్తామని బోర్డు స్పష్టం చేయడం అభినందనీయమన్నారు.

నైతిక విలువలతో కూడిన విద్యను అందివ్వాలి

ప్రజాశక్తి - వేంపల్లె

విద్యాలయాలు విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించినప్పుడే ఆ విద్యకు సార్థకత ఉంటుందని పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ తులసిరెడ్డి పేర్కొన్నారు. పులివెందుల రోడ్డులో ఉన్న స్వామి వివేకా నంద పాఠశాల 24వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వ హించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ తులసిరెడ్డి మాట్లాడుతూ అన్ని సంపదలో విద్యా సంపద గొప్పదన్నారు. అలాంటి గొప్ప సంపదను చిన్న వయసు నుండే క్రమశిక్షణతో విద్యను నేర్చుకోవాలని కోరారు. నైతిక విలువలు లేని విద్య ప్రమాదకరమన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి ఈ పాఠశాలను ప్రారంభించారని, అదే స్ఫూర్తితో విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తూ ఉండడం అభినందనీయమన్నారు. పిల్లలకు బాల్యం నుండే సేవాగుణం వచ్చేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని రామకృష్ణ మఠం ఉపాధ్యక్షుడు స్వామి సన్నివాసానంద ఉద్బోధించారు. చిన్నప్పటినుండే నిజాలు చెప్పే అలవాటును పిల్లలకు నేర్పాలని ఎస్ఐ తిరుపాల్ నాయక్ సూచించారు. అనంతరం చదువు, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మోడల్స్, బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో స్వామి వివేకానంద పాఠశాల కరెస్పాండెంట్ రామాంజనేయరెడ్డి, కాంగ్రెసు నాయకులు అమర్నాథ్రెడ్డి, ఉత్తన్న, రమణ, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మదీనా దస్తగిరికి ఘన సన్మానం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

జిల్లా వైసిపి మైనార్టీ సెల్ అధ్యక్షులుగా నియమితులైన మదీన దస్తగిరిని తన నివాసం మైదుకూరులో పులివెందులకు చెందిన వైసిపి రాష్ట్ర నూర్బాషా అధ్యక్షులు రసూల్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మదీనా దస్తగిరి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి, కపడ వెంపీ వైఎస్ అవినాష్రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డికి, వైసిపి జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గతకంటే ఎక్కువగా వైసిపి బలోపేతానికి, పార్టీ విజయానికి తన సర్వశక్తులు వడ్డుతానని దస్తగిరి పేర్కొన్నారు. పార్టీ అధిష్టాన ఆదేశాల మేరకు ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైసిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లా, జమ్మలమడుగు నూర్ బాషా సంఘం వైస్ ప్రెసిడెంట్ బెల్లంకొండ దస్తగిరి, రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు సురేంద్ర, వైసిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అర్హులైన మత్స్యకారులు లైసెన్స్ కలిగి ఉండాలి

ప్రజాశక్తి - కొండాపురం

ప్రధానమంత్రి మత్స్య సంపద పథకం కింద మండల కేంద్ర మైన కొండాపురం పాత పోలీస్ స్టేషన్ దగ్గర గండికోట రిజర్వాయర్ వెనుక జలాల్లో బుధవారం జమ్మలమడుగు ఎమ్మెల్యే సి.ఆదినారాయణరెడ్డి చేప పిల్ల లను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి మత్స్యకారుడు లైసెన్స్ కలిగి ఉండాలని, లైసెన్సు ఉన్నవారికి 50ఏళ్లు పైబడిన వారికి పెన్షన్ వస్తుందని తెలిపారు. ఆగస్టు వరకు చేపల వేటకు వెళ్లవద్దన్నారు. ఆగస్టు తర్వాత లైసెన్స్ ఉన్న వారు మాత్రమే చేపల వేటకు వెళ్లాలని తెలిపారు. లైసెన్స్ లేని వారు చేపల వేటకు వెళితే మీడియాకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో ఎన్డిఎ కూట మి మండల ఇన్ఛార్జి శివ నారాయణరెడ్డి, టిడిపి మండలశాఖ అధ్యక్షుడు గండ్లూరు నాగేశ్వర్రెడ్డి, శంకర్రెడ్డి, రెండెద్దుల రామాంజనేయుల రెడ్డి, మాజీ సర్పంచ్ విశ్వనాథరెడ్డి, ఎంపిటిసి శ్రీ రామ్రెడ్డి, ఎంపిడిఒ నాగప్రసాద్ ఫిషనరి డిడి శాంతా, చౌట్టిపల్లి విలేజ్ అసిస్టెంట్ మల్లేశ్వరి, కొండాపురం సిఐ మహమ్మద్ రఫీ, తాళ్ళ ప్రొద్దుటూరు ఎస్ఐ రిషికేశవరెడ్డి పాల్గొన్నారు.

జనసేన పార్టీ గుర్తింపుపై హర్షం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

కేంద్ర ఎన్నికల సంఘం జనసేన పార్టీని గుర్తిస్తూ, ఆ పార్టీకి చెందిన గ్లాస్ గుర్తును కేటాయించడం హర్షణీయమని పులివెందుల జనసేన నాయకుడు ఆలూరు ముని జగదీష్ బాబు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేసిన అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాల్లో గెలుపొందడం రాష్ట్ర చరిత్రలోనే లిఖించదగ్గ విషయమన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

గ్రామ పంచాయతీల అభివృద్ధికి కార్యదర్శులు, సర్పం చులు కృషి చేయాలని ఎంపి డిఒ అలవలపాటి ముకుం దారెడ్డి సూచించారు. స్థానిక మండల ప్రజా పరిష్యత్ కార్యాల యంలో బుధవారం ముకుందారెడ్డి ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యద ర్శులు, సర్పం చుల సమన్వయంతో గ్రామ పంచాయతీల్లోని సమస్యలు పరిష్క రించాలన్నారు. చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయా శాఖల అధికారులు సభలో వివరించారు. కార్యక్రమంలో ఎంపిపిలు, మండల అధికారులు, సర్పం చులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ మంత్రిని కలిసిన టిఎన్వి నాయకులు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్ను బుధవారం పులివెందుల తెలుగునాడు విద్యుత్ యూనియన్ నాయకులు కలిశారు. విజయవాడలోని మంత్రి కార్యాలయంలో కలిసి వారు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పులివెందుల డివిజన్ నాయకులు నారాయణరెడ్డితోపాటు పలు వురు కార్మికులు సమస్యలను మంత్రికి వివరించారు. మంత్రి స్పందిస్తూ విద్యుత్ కార్మికుల సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు యూని యన్ నాయకులు తెలిపారు.

మొక్కల పెంపకం చేపట్టాలి

ప్రజాశక్తి - సింహాద్రిపురం



మొక్క నాటుతున్న పోరెడ్డి ప్రభాకర్రెడ్డి

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు తప్పనిసరిగా నాటి, వాటిని సంరక్షించాలని మాజీ జెడ్పిటిసి సభ్యుడు పోరెడ్డి ప్రభాకర్రెడ్డి పేర్కొన్నారు. సింహాద్రి పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల న్యూ క్యాంపస్లో బుధవారం ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పోరెడ్డి మాట్లా డుతూ ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి సం రక్షించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. అనంతరం రాజమండ్రి వద్ద నున్న కడియం నర్సరీ నుంచి తెప్పించిన మొక్కలు నాటారు. అనేక రకాల పండ్ల మొక్కలు (మామిడి, అల్ల నేరేడు, పనస, అంజూర, ఉసిరి), నిత్యం ఆక్షిజన్ ఇచ్చే రావి, పగలంతా ఎక్కువ శాతం ఆక్షిజన్ ఇచ్చే వేప త్వరగా కాయలు కాసే హైబ్రెడ్ రకం కొబ్బరి మొక్కలు నాటారు. ప్రాంగణాన్ని సుందరీకంచడానికి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉమా మహేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్



లారీ డ్రైవర్ను విచారిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్బాషా

లారీ డ్రైవర్పై పోలీసుల జులుం

-రికార్డులు చూపించే లోపే చితకబాదిన సిఐ

-బాధితుడికి ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

లారీ డ్రైవర్ పై పోలీసు జులుం ప్రదర్శించారు. రికార్డులు చూపించే లోపే లారీలకు పని చెప్పి చితకబాదాడు. ఈ సంఘటన మంగళవారం రాత్రి మదనపల్లి రూరల్ మండల పరిధిలో జరిగింది. బాధితుడి కథనం మేరకు.. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన ఎంఎస్ నాసిర్ హుస్సేన్ కదిరికి చెందిన ఓ షాపులో లారీ డ్రైవర్గా పని చేస్తున్నాడు. లారీలో ప్లైవుడ్కు ఉపయోగించే ముడి సరుకును తమిళనాడుకు తరలిస్తుండగా రాత్రి విధుల్లో ఉన్న తాలూకా సిఐ కళా వెంకటరమణ స్థానిక బైపాస్ రోడ్లో లారీని ఆపి రికార్డులు తనిఖీ చేశారు. డ్రైవర్ రికార్డులు చూపిస్తుండగానే ఫైన్ కట్టాలన్నారు. తనకు ఆ విషయం తెలియదని ఓనర్ కు ఫోన్ చేసి మాట్లాడుతానని ఫోన్ చేయడంతో తనకే ఎదురు చెప్తావా అంటూ లారీ డ్రైవర్ నాసిర్ హుస్సేన్ పై విచక్షణ రక్తంగా దాడి చేసి చితకబాదాడు. దీంతో బాధితుడు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చేరాడు. బుధవారం ఎమ్మెల్యే షాజహాన్బాషా ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న చేస్తున్న సమయంలో బాధితున్ని విచారించగా విషయం విలువలోకి వచ్చింది. ఎమ్మెల్యే వెంటనే డిఎస్పి కొండయ్యానాయుడు కు సమాచారాన్ని అందించారు. అనంతరం మదనపల్లె లారీ అసోసియేషన్ సభ్యులు సిఐపై చర్యలు తీసుకోవాలంటూ డిఎస్పి కార్యాలయం ఎదుట బైఠాయించారు. డిఎస్పి జోక్యం చేసుకుని మరోసారి ఇలా జరగకుండా చూస్తామని, సిఐతో క్షమాపణ చెప్పించడంతో సమస్య సద్దు మణిగింది.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు

ప్రజాశక్తి గాలివీడు

డ్రంక్ అండ్ డ్రైవ్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి. శ్రీరాములు తెలిపారు. మండలంలోని ఎగువగొట్టివీడుకు చెందిన మురుగు చలపతి నాయుడు మద్యం సేవించి గాలివీడు నుంచి ఎగువగొట్టివీడుకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా వాహనాల తనిఖీలలో భాగంగా కరిమిరెడ్డిగారిపల్లి వద్ద పట్టుబడ్డాడని తెలిపారు. అతనిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

దాడి కేసులో 11 మందిపై..

గాలివీడు : స్థానిక పంచాయతీ పెద్దరు కస్పాక్ చెందిన షేక్ నసీబ్ జాన్ భర్త మైనుద్దీన్ గుర్రాల మెట్ట వద్ద ఉన్న తన పొలంలో బంకును ఏర్పాటు చేసుకోవడానికి ఐదుగురు కూలీలతో అక్కడ వెళ్లి పనిచేస్తుండగా షేక్ నసీబ్జాన్ పై దాడి చేయడంతో 11 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి. శ్రీరాములు పేర్కొన్నారు.